ఫలితాలే రాలే.. క్లాసులు మొదలాయే..!

అప్పుడే ఇంటర్ సెకండియర్ క్లాసులు షురూ..!

20 రోజులుగా కొనసాగుతున్న తరగతులు

సెకండియర్ ఫీజుల కోసం నిబంధనలు బేఖాతర్

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రయివేటు కాలేజీలు

పట్టించుకోని ఇంటర్మీడియట్ అధికారులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

వార్షిక పరీక్షలు ముగిసిన వారం రోజుల నుంచే ఇంటర్ సెకండియర్ తరగతులు మొదలయ్యాయి. ఫలితాలు రాకముందే క్లాసులు షురూ కావడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోకుండానే మెడపై కత్తి పెట్టినట్టుగా కాలేజీలకు రప్పించారనే నిరుత్సాహంతో ఉన్నారు. దాంతో వార్షిక పరీక్షలు ముగిశాయనే ఆనందంతో ఇంటికెళ్లిన విద్యార్థులకు వేసవి సెలవుల్లేకుండా పోయాయి.

2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి మార్చి 5 నుంచి 25వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించారు. మార్చి 26 నుంచి కళాశాలలకు సెలవులను ప్రకటించడంతో నగరంలోని రెసిడెన్షియల్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు తమ సొంతూర్లకు తరలి వెళ్లారు. వారం రోజులు గడువక ముందే క్లాసులు ప్రారంభమవుతున్నాయని విద్యార్థులకు సమాచారం అందించడంతో వారు హడావుడిగా నగరానికి చేరుకున్నారు. దాదాపు 20 రోజులుగా ఇంటర్ సెకండియర్ క్లాసులు నడుస్తుంటే చర్యలు తీసుకోకుండా జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. సంబంధిత అధికారులు కొన్ని ప్రయివేటు కాలేజీలతో కుమ్మక్కై వేసవి సెలవుల్లో క్లాసులు కొనసాగుతున్నా.. లైట్ తీసుకుంటున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.

సెకండియర్ ఫీజుల కోసమే..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో దాదాపు 200 వరకు ప్రయివేటు ఇంటర్మీడియట్ కాలేజీలున్నాయి. ఇందులో కొన్ని కాలేజీలు దాదాపు 20 రోజుల క్రితమే సెకండియర్ క్లాసులను మొదలు పెట్టాయి. ఫలితాలు రాకముందే తరగతులు షురూ కావడంతో విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఇప్పటికే ఫస్టియర్ పూర్తి చేసిన విద్యార్థుల నుంచి సెకండియర్ ఫీజు వసూలు చేసేందుకే వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. స్పెషల్ క్లాసుల పేరిట విద్యార్థులను వేసవి సెలవులకు దూరం చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని రోజులుగా క్లాసులు కొనసాగుతున్నా జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిసి నెల రోజులు కూడా పూర్తి కాలేదు. ఇప్పుడే క్లాసులు ఏంటని విద్యార్థులు ఆందోళన చెందుతుంటే.. ఎంసెట్, నీట్ కోసమే తరగతులు నిర్వహిస్తున్నామనీ, సకాలంలో హాజరు కాకుంటే పాఠాలపై సరైన అవగాహన పొందలేకపోతారని ఆయా కాలేజీల యాజమాన్యాలు పరోక్షంగా హెచ్చరిస్తున్నాయి. దాంతో చేసేదేమీ లేక కొంతమంది విద్యార్థులు నిరుత్సాహంతో తిరిగి నగరానికొచ్చారు.

వెంటనే చర్యలు తీసుకోవాలి

ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిసిన వెంటనే సెకండియర్ క్లాసులు మొదలు పెట్టిన కాలేజీ యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి. ఇన్ని రోజులైనా జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు పట్టించుకోకపోవడం సరికాదు. ఇంకా ఫలితాలే రాలేదు.. అప్పుడే క్లాసులు మొదలు పెట్టడం నిబంధనలకు విరుద్ధం. సంబంధిత జిల్లా అధికారులు ఆయా కాలేజీల యాజమాన్యాలతో కుమ్మక్కై వారికి సహకరిస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న డీఐఈఓ పై చర్యలు తీసుకోవాలి.

- రాథోడ్ సంతోష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు

ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

(గతంలో ఓఏఐఎస్ ఆటో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా తెలిసినది) (ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క సబ్సిడరీ)
రిజిష్టర్డు ఆఫీసు: ఫ్లాట్ నెం.94, మారోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి (ఇ), ముంబయి-400059.
Tel.: + 91 22 2859 5093 / 6707 0100 | Fax: +91 22 2852 8549
Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937

అనుబంధం-4-ఏ (రూల్ 8(6) నియమం చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నియమంతో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు)మరియు హామీదారుకు ప్రకటన ఇవ్వడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని, ఓరిక్స్ లీజింగ్& ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచేభౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడినవి, వాటిని దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల నుండి ఓరిక్స్ లీజింగ్& ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారికి దిగువ బకాయి మొత్తాల రికవరీ కొరకు **13-05-2025**న "ఎక్కడ ఏలా ఉన్నది మరియు అక్కడ అలాగే ప్రతిపాదిక" బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. దిగువ పేర్కొన్న రిజర్వు ధర మరియు ధరావత్తు వివరాలు దిగువ ఇవ్వబడినవి.

రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల పేరు / బాకీపడిన మొత్తం / డిమాండ్ నోటీసు తేది	ఆస్తి వివరాలు	రిజర్వు ధర (రూ.) / ఈఎండి / బిడ్ పెంపుదల మొత్తం
• అరిఫ్ మొహియుద్దీన్ • రుక్సానా బేగం • అస్గారి మొహియుద్దీన్ • మెస్సర్స్ అర్బిట్ టిక్స్‌టైల్స్ మరియు హ్యాండీక్రాఫ్ట్స్ 15-04-2025 నాటికి రూ.95,40,429.53/- డిమాండ్ నోటీసు తేదీ: 22-06-2023	**ఆస్తి నెం.1:** హిమాయత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500029లోని మున్సిపల్ నెం.3-6-431గల ఆవరణలోని "జమున ప్లాజా"గా పిలువబడు బిల్డింగ్‌యొక్క స్పేస్ నెం.7 కలిగిన 66.8 చ.గ.ల విస్తీర్ణపు స్థలంలోని విడదీయలేని భాగంతో 1234 చ.అ.ల విస్తీర్ణపు మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.103 మరియు **సరిహద్దులుగా: తూర్పు:** ఫ్లాట్ నెం.104, **పడమర:** ఫ్లాట్ నెం. 102, **ఉత్తరం:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** పాసేజ్. **ఆస్తి నెం.2:** హిమాయత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500029లోని మున్సిపల్ నెం.3-6-431గల ఆవరణలోని "జమున ప్లాజా"గా పిలువబడు బిల్డింగ్ యొక్క స్పేస్ నెం.9 కలిగిన 33.4 చ.గ.ల విస్తీర్ణపు స్థలంలోని విడదీయలేని భాగంతో 684 చ.అ.ల విస్తీర్ణపు రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.204 మరియు **సరిహద్దులుగా: తూర్పు:** పాసేజ్, **పడమర:** ఫ్లాట్ నెం.203, **ఉత్తరం:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** పాసేజ్.	రూ.94,00,000/- (రూపాయలు తొంబైనాలుగు లక్షలు మాత్రమే) / ధరావత్తు 10%- రూ.9,40,000/- (రూపాయలు తొమ్మిది లక్షల నలభైవేలు మాత్రమే) / బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/- (యాభైవేలు మాత్రమే)

అమ్మకపు వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి ఓరిక్స్ లీజింగ్& ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్: https://www.orixindia.com/sales-notice.php లలో కల్పించిన లింక్‌ను రిఫర్‌చేయండి.

తేది: 21-04-2025 సం/- అధీకృత అధికారి
ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

లక్షేనా?

ఫ్యాన్సీ నెంబర్ల వేలంలో చేతివాటం?

9999 నెంబర్‌ను రూ.99,999కే వేలం

ఏడాదిన్నరగా రూ.20లక్షల నుంచి రూ.6.26 లక్షల వరకు పలికిన ధర

హాట్‌టాపిక్‌గా ఫ్యాన్సీ నెంబర్ల ఈ-వేలం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆర్టీఏ ఫ్యాన్సీ నెంబర్ల ఈ-వేలంకు క్రేజ్ తగ్గిందా? రవాణాశాఖ ఆదాయానికి గండి పడుతుందా? మొన్న జరిగిన ఈ-వేలం ప్రక్రియను చూస్తే ఇది నిజమనేననిపిస్తుంది. ఆల్‌టైమ్ హాట్‌కేక్‌లా అమ్ముడయ్యే 9999 ఫ్యాన్సీ నెంబర్‌ను కేవలం రూ.99,999కే ఓ సంస్థ ఈ-వేలంలో దక్కించుకోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. గడచిన ఏడాదిన్నరలో ఈ నెంబర్‌ను ఈ-వేలం ద్వారా రూ.20 లక్షల నుంచి రూ.6.26 లక్షల వరకు అమ్ముడుపోయింది. ఇప్పుడు రూ.లక్ష కంటే ఒక్క రూపాయి తక్కువకు ఎలా వెళ్లిందనే దానిపై రవాణాశాఖ ఉద్యోగులే ముక్కున వేలేసుకుంటున్నారు. ఏదో జరిగిందనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. 9999 నెంబర్‌కు ఈ-వేలంలో డిమాండ్ లేకుంటే, దాన్ని రద్దు చేసి, ఆ తర్వాతైనా మరోసారి వేలం వేసే అవకాశం ఉంది. అందుకు భిన్నంగా ఎంత వస్తే, అంత చాలు అనే ధోరణిలో తక్కువ ధరకు ఫ్యాన్సీ నెంబర్‌ను ఇచ్చేయడంపై చర్చ జరుగుతుంది. 9999 నెంబర్‌కు ఏడాదిన్నర క్రితం జరిగిన ఈ-వేలంలో రూ. 20 లక్షలు ధర పలికింది. మూడు నెలల క్రితం జరిగిన ఈ-వేలంలో రూ.6 లక్షలకుపైగా ధర పలికింది. అలాంటిది ఇప్పుడు ఏకంగా రూ.99,999కి పడిపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

ఫ్యాన్సీ నంబర్ల కేటాయింపులో పైరవీలకు అడ్డుకట్ట వేసి, పారదర్శకత తెచ్చేందుకు నాలుగేండ్ల క్రితం రవాణాశాఖ ఆన్‌లైన్ విధానంలో ఈ-వేలం ద్వారా ఫ్యాన్సీ నెంబర్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టిన విషయం తెలిసిందే.

దీనివల్ల ఆయా రవాణాశాఖ కార్యాలయాలకు అదనపు ఆదాయాలు కూడా వస్తున్నాయి. పోటీదారులు ఎవరూ రవాణాశాఖ కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేకుండా, ఇష్టమైన నెంబర్‌కు రవాణాశాఖ నిర్ణయించిన ఆఫ్‌సెట్ ధర చెల్లించి, ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకుని, క్రెడిట్, డెబిట్ కార్డులు ఇతర వ్యాలెట్‌ల ద్వారా నిర్ణీత ధరను నిర్దేశిత సమయంలోపు చెల్లించి, ఫ్యాన్సీ నెంబర్లను సొంతం చేసుకునేవారు. ఇంత పకడ్బందీగా సాఫ్ట్‌వేర్‌ను రవాణాశాఖ అభివృద్ధి చేసింది. ఎక్కడా దళారుల ప్రమేయం, పైరవీలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ప్రత్యేక నంబర్ల కేటాయింపు చేపడుతున్నామని పలుమార్లు రవాణాశాఖ అధికారులు కూడా చెప్పారు. కానీ ఈనెల 19న ఖైరతాబాద్ ఆర్టీఏ పరిధిలో నిర్వహించిన ఈ-వేలంలో టీజీ09 ఈ 9999 ఫ్యాన్సీ నంబర్ కేవలం లక్ష రూపాయలకే పోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. లక్షల్లో ధర పలకాల్సిన నెంబర్, రూ. లక్ష కూడా దాటకపోవడానికి గల కారణాలపై రవాణా అధికారులు సీరియస్‌గా దృష్టిపెట్టారు. 2024 జులైలో జరిగిన ఈ-వేలంలో టీజీ09ఏ 9999 నంబర్‌ను హాసర్ డెవలపర్స్ ప్రయివేట్ లిమిటెడ్ అనే సంస్థ రూ.19.51 లక్షలు చెల్లించి సొంతం చేసుకుంది. అదే ఏడాది సెప్టెంబర్ బిడ్డింగ్‌లో లాట్ మొబైల్స్ ప్రయివేట్ లిమిటెడ్ టీజీ09 బి 9999 రూ.20.01లక్షలు వెచ్చించి దక్కించుకుంది. నవంబర్ నెలలో శ్రీయాన్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ టీజీ09సీ 9999కు 7.19లక్షలు చెల్లించి కైవసం చేసుకుంది. ఈ ఏడాది జనవరిలో జరిగిన ఆక్షన్‌లో ఎటరనల్ ఎవెన్యూ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రయివేట్ లిమిటెడ్ టీజీ09 డి 9999 నంబర్‌కు రూ.6.26 లక్షలు ధర చెల్లించి సొంతం చేసుకుంది.

ఆదరణ తగ్గుతుందా?

రవాణాశాఖ నిర్వహిస్తున్న ఈ-వేలంపై ఆదరణ క్రమేణా తగ్గుతున్నది. ఫ్యాన్సీ నెంబర్ల కోసం ఒకప్పటి క్రేజ్ ఇప్పుడు లేదు. కేవలం కొందరు వ్యక్తులు, సంస్థలు మాత్రమే వీటిని కోరుకుంటున్నారు. డిమాండ్ తగ్గుతున్నందువల్లే, ఆదాయం కూడా తగ్గుతున్నదని రవాణాశాఖ అధికారులు చెప్తున్నారు. అయితే ఇది పాక్షిక వాస్తవమేననీ, ఆన్‌లైన్‌లోనూ చేతివాటం ప్రదర్శిస్తున్నారనే చర్చా జరుగుతున్నది. ఒకే వ్యక్తి వేర్వేరు మెయిల్ ఐడీలతో ఈ-బిడ్డింగ్‌లో పాల్గొంటూ, నిర్ణీత ధర వరకు నమోదు కాగానే, ఆన్‌లైన్ పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు ఏర్పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనితో అదే నెంబర్ కోసం ఈ-బిడ్డింగ్‌లో మరెవరైనా పాల్గొనాలంటే, ఆన్‌లైన్ అప్లికేషన్‌లో నమోదు ప్రక్రియ నిలిచిపోతున్నదనే ప్రచారం జరుగుతున్నది. ఆన్‌లైన్ వ్యవహారంలో కూడా కొందరు వ్యక్తులు చేతివాటం ప్రదర్శిస్తున్నారనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

ఈ నేపథ్యంలో ఈనెల 19న జరిగిన వేలంపై విచారణ జరిపితే, మరికొన్ని ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని రవాణాశాఖ వర్గాలు చెప్తున్నాయి. ఈ విషయాన్ని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లాలని భావిస్తున్నట్టు సమాచారం.

pnb Housing Finance Limited

రిజిస్టర్డ్ కార్యాలయం: 9వ అంతస్తు, అంబ్రెక్స్ భవన్, 22, జెజి మార్గ్, న్యూ ఢిల్లీ-110001. Ph.: 011-23357171, 23357172, 23705414, Web.: www.pnbhousing.com
బ్రాంచ్ కార్యాలయం: ఫ్లాట్ నెం.6&7, మూడో అంతస్తు, మమతా నగర్ కాలనీ, కెనరా బ్యాంక్ పక్కన, నాగోల్, హైదరాబాద్-500068.

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2)తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) ప్రకారం నేటి తేదీ నాటికి సవరింపబడిన నిబంధనల ప్రకారం ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మేము అనగా పీఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుంచి దీన్ని పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌లిగా రిఫర్ చేయాలి) వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2)లోని చాప్టర్3 ప్రకారం (ఇప్పటి నుంచి దీన్ని "యాక్ట్"గా రిఫర్ చేయాలి) మాయొక్క విజయవాడ కార్యాలయం ద్వారా డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. బ్రాంచ్ కార్యాలయం చిరునామా: ఫ్లాట్ నెం.6&7, మూడో అంతస్తు, మమతా నగర్ కాలనీ, కెనరా బ్యాంక్ పక్కన, నాగోల్, హైదరాబాద్-500068. మా యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు/ సహ రుణగ్రహీతకు/ హామీదారులకు జారీ చేసిన సదరు డిమాండ్ నోటీసులోని వివరాల ప్రకారం పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థకు బకాయి తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/ నేషనల్ హౌసింగ్ ఫైనాన్స్ మార్గదర్శకాలకు అనుగుణంగా నెలసరి వాయిదాలు/ వడ్డీని తిరిగి చెల్లించకపోవడంతో దిగువ రుణగ్రహీతల ఖాతాలను నాన్ పెర్ఫార్మింగ్ అస్సెట్స్(ఎన్‌పిఎ)గా వర్గీకరించడం జరిగింది. ఇన్‌స్టాల్‌మెంట్స్ తిరిగి చెల్లించకపోవడం, అసలు మరియు వడ్డీ మొత్తాన్ని తిరిగి చెల్లించకపోవడం కారణంగా బకాయిల చెల్లింపులో మీరంతా విఫలమయ్యారు. ఇంకనూ, పైన పేర్కొన్న కారణాల ప్రకారం, మీరు బకాయిల చెల్లింపు ఎగవేతకు పాల్పడుతున్నారని భావిస్తున్నందున బహిరంగ ప్రకటన ద్వారా డిమాండ్ నోటీసును పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్13(2) ప్రకారం జారీ చేయుచున్నాం. డిమాండ్ నోటీసు ప్రచురణ తేదీ నుంచి 60రోజుల్లోపు బకాయి మొత్తాన్ని అసలు, వడ్డీతో పాటుగా పీఎన్‌బిహెచ్‌ఎఫ్‌లోకు తిరిగి చెల్లించాలని కోరడమైనది. ఒకవేళ బకాయిలు తిరిగి చెల్లింపులో మీరు విఫలమైనట్లయితే పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌లో అనుసరమైన చర్యలు తీసుకోనుందని తెలియజేయునైది. దీనిలో భాగంగా రుణగ్రహీతలు, హామీదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్13 సబ్ సెక్షన్ 8 ప్రకారం తెలియజేయునది ఏమనగా పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌లకు బకాయి ఉన్న మొత్తాన్ని అనగా వడ్డీ, ఛార్జీలు, ఇతర ఖర్చులతో కలుపుకొని ఈ ప్రకటన తేదీనాటికి చెల్లించాల్సి ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించడం, బహిరంగ వేలం నిర్వహించడం, కొటేషన్స్ ఆహ్వానించడం, పబ్లిక్ మరియు ప్రయివేట్ (ట్రీటీల నుంచి టెండర్లు ఆహ్వానించి అధికారం సదరు సంస్థకు ఉంటుందని తెలియజేయునైది. దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే బకాయి ఉన్న మొత్తాన్ని వ్యయాలు, చార్జీలు మరియు కాస్ట్‌తో కలుపుకొని పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌లో వారి ద్వారా సెక్యూర్డ్ ఆస్తుల యొక్క విక్రయ ప్రకటన నోటీసు జారీ చేసే తేదీ నాటికి చెల్లించాలి వేలం ద్వారా కొటేషన్లను ఆహ్వానించడం ద్వారా, ప్రజల నుంచి టెండర్ ఫామ్ లేదా ప్రయివేట్ ట్రీటీ ద్వారా ఉన్నట్లయితే తమకు సెక్యూర్డ్ ఆస్తులను తదనంతరం తిరిగి పొందేందుకు అర్హత కోల్పోతారు. ఇంకనూ,పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను రుణగ్రహీతలు విక్రయించడం, ఇతరుల పేరిట బదలాయించడం, లీజుకు ఇవ్వడం మరేతర మార్గాలు అనుసరించడం నిషేధం.

లోన్‌అకౌంట్ నెంబర్/బ్రాంచ్	రుణగ్రహీత & సహ రుణగ్రహీత/లు యొక్క పేరు/చిరునామా	హామీదారుడు/లు యొక్క పేరు & చిరునామా	తనఖాపెట్టిన ఆస్తి/స్తులు	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ చేసిన మొత్తం
HOU/UPL/0221/865908 బి.ఓ.: ఉప్పల్	శ్రీ కె.శివ కుమార్,తండ్రి: కేశమణి సత్యనారాయణ, ఫ్లాట్ నెం.61, ఆర్ఎల్ నగర్, రామ్‌పల్లి గ్రామం, హైదరాబాద్, తెలంగాణ-501301. మరో చిరునామా: టెక్ మహేంద్ర లిమిటెడ్, సర్వే నెం.62/1ఎ, కుతుబుల్లాపూర్, హైదరాబాద్,తెలంగాణ-500043. శ్రీ కేశమణి వెంకట రమణ, తండ్రి: సత్యనారాయణ కేశమణి, ఫ్లాట్ నెం.61, ఆర్ఎల్ నగర్, రామ్‌పల్లి గ్రామం, హైదరాబాద్, తెలంగాణ-501301. మరో చిరునామా: వికీఫీల్డ్ ఫస్ట్ ప్రయివేట్ లిమిటెడ్, వికీఫీల్డ్ ఎస్టేట్, గేట్ నెం.485, లోనికంద్, నగర్ రోడ్డు, హవేలి తాలూకా, పూణె, మహారాష్ట్ర-412216. ఇరువురి చిరునామా: ఫ్లాట్ నెం.61ఎస్‌పి, సర్వే నెం.410పార్ట్, రామ్‌పల్లి గ్రామం& గ్రామ పంచాయతీ, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ-500080.	వర్తించదు	ఆస్తికి సంబంధించి పాక్షికంగా నిర్మాణం పూర్తయిన స్వతంత్ర్య నివాసం పాక్షికంగా నిర్మాణం పూర్తయిన ఫ్లాట్ నెం.61 ఉత్తర భాగంలోని నివాసం, విస్తీర్ణం 102.0చ.గ. లేదా 85.27చ.మీ. ఫ్లింత్ ఏరియాతో పాటుగా గ్రౌండ్ ఫ్లోర్ 700.00చ.అ. సర్వే నెం.410భాగం, రామ్‌పల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కీసర మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మరియు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.62, దక్షిణం: ఫ్లాట్ నెం.61 దక్షిణ భాగం, తూర్పు: 20 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం.60.	11, ఏప్రిల్, 2025	బకాయి ఉన్న మొత్తం రూ.24,26,305.50 (రూపాయలు ఇరవై నాలుగు లక్షల ఇరవై ఆరు వేల మూడు వందల ఐదుమరియు యాభై పైసలుమాత్రమే) తేదీ:11-04-2025 తేది నాటికి

ప్రదేశం: ఉప్పల్, తేది:19-04-2025 సం/- అధీకృత అధికారి, పీఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Chola Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: "చోల క్రెస్ట్", సి-54 & 55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గ్యూండీ, చెన్నై-600032.
బ్రాంచి ఆఫీసు: 1-8-384/385, గౌర గ్రాండ్, 3వ అంతస్తు, ఎస్.పి.రోడ్, రసూల్‌పుర, సికింద్రాబాద్-500014.
సంప్రదించాల్సి నం. కోటగిరి శ్రీకాంత్, మొబైల్ నం. 9490209711.

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ది సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తాకట్టుదారుకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినవి, వాటిని **చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచేత **భౌతిక స్వాధీనం** చేసుకోబడినవి. దానిని ఇందు తదుపరి **చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** గా పేర్కొనుట జరుగుతుంది. సెక్యూర్డ్ అసెట్స్ **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుంది.
ఇందుమూలంగా సర్వజనులకు తెలియజేయబడునది ఏమనగా, మేము వెబ్‌సైట్: **website https://bankauctions.in/** ద్వారా బహిరంగ ఇ-వేలంను నిర్వహించుటకు ముందుకుసాగుతున్నాము.

ఖాతా నం. & రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తాకట్టుదారుల పేరు	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు ప్రకారం తేది& మొత్తాలు	ఆస్తి వివరణ	రిజర్వు ధర / ధరావత్తు / బిడ్ పెంపుదల మొత్తాలు
HE01HYD00000008976 : **1. సాయి ప్రసాద్ నీలి నీలి శ్రీనివాస్** (అభ్యర్థి), **2. సాహిత్యరవ్య** (సహ-అభ్యర్థి), ఇరువురి నివాసం: ఇ.నం. 30-265/25/306, ఫ్లాట్ నం.54, 3వ అంతస్తు, బ్లాక్ నం.-బి, నేరేడ్‌మెట శ్రీ బాలాజీ టవర్స్-2, గీతానగర్, తెలంగాణ-500047. **3. ఓం ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్,** (సహ-అభ్యర్థి), ఇ.నం. 13-256, తూప్రాన్ గ్రామం, మెదక్, తెలంగాణ-502334.	**08/11/2023,** & 08/11/2023 నాటికి **రూ. 20,74,084/-**	గతంలో రంగారెడ్డి జిల్లా, ఇప్పుడు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ & మండలం పరిధుల్లోని నేరేడ్‌మెట్, గీతానగర్ వద్దగల సర్వే నంబరు 295/ఎ లో ప్లాట్ నం.54 పై ఇంటి నం.169/54 పై నిర్మించిన (232.00చ.గ.లకుగాను) 16.00చ.గల విదడీయలేని ల్యాండ్ భాగంతోపాటు, ఉమ్మడి ఏరియా& పార్కింగ్ ఏరియాతోసహా 1020చ.అ.ల నిర్మాణ ఏరియాతో శ్రీ బాలాజీ టవర్-2గా పేరుగల నివాసిత సమాదాయం లో మున్సిపల్ నం.30-265/25/306 (పిటిఐ నం. 1170809398) గల బ్లాక్ -బి యొక్క మూడవ అంతస్తులోని నివాసిత ఫ్లాట్ నం.306 మొత్తం మరియు **సరిహద్దులు: ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **తూర్పు:** ఒపెన్ టు స్కై, **పడమర:** ఫ్లాట్ నం.305.	**Rs.18,00,000/-** / **Rs.1,80,000/-** / **Rs.50,000/-**

ఇ-వేలం తేది& సమయం ధరావత్తు: 09.05.2025 ఉ॥ 11:00గ